


# మనం

తూర్పు పశ్చిమ, కృష్ణ జిల్లాలు

సోమవారం 30- 06 - 2025

4 పేజీలు




# ఉండ్రాజవరంలో మంత్రి కందుల దుర్గేష్ విస్తృత పర్యటన

### స్థానిక సమస్యలపై ఆరా..తక్షణమే పరిష్కారానికి ఆదేశాలు జారీ

### ఉండ్రాజవరంలో పర్యటించిన మంత్రి కందుల దుర్గేష్ కు ఘనస్వాగతం పలికిన స్థానిక గ్రామస్థులు

### బుర్రిలంక, ఉండ్రాజవరం గ్రామాల్లో ఇటీవల మరణించిన జనసైనికుల కుటుంబాలకు పరామర్శ..ధైర్యంగా ఉండాలంటూ కుటుంబ సభ్యులకు ఓదార్పు

### ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను, చేసిన అభివృద్ధిని వివరించిన మంత్రి కందుల దుర్గేష్









**నిడదవోలు జూన్ 29 మనం న్యూస్** : రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ నిడదవోలు నియోజకవర్గం ఉండ్రాజవరం మండలంలోని ఉండ్రాజవరం గ్రామంలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజానీకంతో ముఖాముఖి చర్చించారు. గ్రామ ప్రజలను ప్రతి ఒక్కరినీ పలకరిస్తూ వారి సమస్యలు తెలుసుకుంటూ తక్షణమే పరిష్కారానికి అధికారులకు ఆదేశాలిచ్చారు. ఈ సందర్భంగా గ్రామంలో నెలకొన్న త్రాగునీరు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్త, వితంతు పెన్షన్లు, పిండప్రదానాలు చేసేందుకు అవసరమైన స్థలం, ధాన్యం సేకరణ డబ్బులు, వంగవీటి మోహనరంగ విగ్రహం ఏర్పాటుకు అవకాశం కల్పించాలని కొందరు గ్రామస్థులు మంత్రి దృష్టికి తమ సమస్యలు తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఆరుగాలం శ్రమించి పండించిన ధాన్యానికి సంబంధించిన డబ్బులు త్వరలోనే జమ చేస్తామన్నారు. ప్రతి గ్రామానికి అవసరమైన మౌలిక సదుపాయాలు, సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అందేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజల సమస్యలు పరిగణలోకి తీసుకొని సమస్యలు పరిష్కారిస్తానని భరోసానిచ్చారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను, ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వ అభివృద్ధిని వివరించారు.

ఈ సందర్భంగా ఉండ్రాజవరం పర్యటనలో మంత్రి కందుల దుర్గేష్ కు స్థానిక ప్రజానీకం ఘనస్వాగతం పలికారు. అంతకుముందు రాజమండ్రి రూరల్ నియోజకవర్గం కడియం మండలంలోని బుర్రిలంక గ్రామంలో ఇటీవల మరణించిన జనసైనికుడు రత్నం వెంకట రామారావు కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం నిడదవోలు పట్టణం ఏబీఎస్ టౌన్ హాల్ నందు మానవత నూతన కార్యవర్గ ప్రమాణస్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆ తర్వాత ఉండ్రాజవరం గ్రామంలో ఇటీవల అనారోగ్యానికి గురూ మరణించిన జనసైనికుడు దువ్వాపు సత్యప్రకాష్ కుటుంబ సభ్యుల్ని పరామర్శించి ధైర్యం చెప్పారు.

# ఉత్తమ ఫొటోగ్రాఫర్లకు జిల్లాస్థాయి పురస్కారాలు

### • మూడు విభాగాల్లో ప్రపంచ ఫొటోగ్రఫీ డే పోటీలు

### • ఎంట్రీలు పంపేందుకు చివరితేదీ జులై 31 • జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



**ం విజయవాడ జూన్ 29 మనం ప్రతినిధి** : ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం (ఆగస్టు 19) సందర్భంగా విశేష ప్రతిభకనబరిచిన ఫొటోగ్రాఫర్లకు జిల్లాస్థాయిలో పురస్కారాలు ప్రదానం చేయడం జరుగుతుందని ఎన్ టి ఆర్ జిల్లా పరిధిలోని ఫొటో జర్నలిస్టులు, ఫొటోగ్రాఫర్లు పోటీలలో పాల్గొనవచ్చునన్నారు. ఫొటోగ్రాఫర్లు జులై 31వ తేదీలోగా తమ ఎంట్రీలు పంపాల్సి ఉంటుందని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. మూడు విభాగాల్లో పోటీలు నిర్వహించనున్నామని.. మొదటి విభాగంలో జిల్లాలోని పర్యాటక ప్రాంతాలు, స్వచ్ఛాంధ్ర/స్వచ్ఛ ఎన్‌టీఆర్, యోగాంధ్ర అంశాలకు సంబంధించి ఫొటో ఎంట్రీలు పంపొచ్చన్నారు. రెండో విభాగంలో తల్లికి వందనం/విద్య, ఎన్‌టీఆర్ భరోసా పెన్షన్లు, దీపం - 2 ఉన్నాయని, మూడో విభాగంలో అత్యుత్తమ న్యూస్ ఫొటో పోటీ ఉంటుందన్నారు. ప్రతి విభాగంలో ప్రథమ (రూ. 10 వేలు), ద్వితీయ (రూ. 7,000), తృతీయ (రూ. 4 వేలు) బహుమతులతో పాటు రూ. 2 వేలు చొప్పున ఆరుగురికి ప్రోత్సాహక బహుమతులు అందించనున్నట్లు వివరించారు. ఒక ఫొటోగ్రాఫర్ ఒక సెక్షన్ నుంచి మూడు ఫొటోలు, అదేవిధంగా మొత్తం మూడు సెక్షన్ల నుంచి తొమ్మిది ఫొటోలు పంపవచ్చు. 2024, జూన్ 12 నుంచి 2025, జులై 31 మధ్య తీసిన ఫొటోలై ఉండాలి. ఫొటో సైజు 12%శ%10 ఉండాలని, ఫొటోలు ఎన్‌టీఆర్ జిల్లాలో మాత్రమే తీసి, పబ్లిసిటీకి మాత్రమే ఉపయోగించేవిగా ఉండాలి. వాటర్ మార్క్, మార్ఫింగ్ వంటి వాటిని అనుమతించడం జరగదు. ఉత్తమ ఫొటోల ఎంపిక విషయంలో న్యాయనిర్ణేతలదే తుది నిర్ణయమని, ఒరిజినల్ ఫొటో ఎంట్రీలను డీపీఆర్‌వో కార్యాలయం, స్టేట్ గెస్ట్ హౌస్, విజయవాడ-520002 చిరునామాకు నేరుగా లేదా పోస్టల్ ద్వారా సమర్పించవచ్చనని ఇతర వివరాలకు 9121215373 నందు సంప్రదించాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు.

# స్వార్థానికి...రహదారులకు శాపం



**కాత్రేనికోన జూన్ 29 మనం న్యూస్** : పల్లంకుర్రు పంచాయతీ పరిధిలో విద్యుత్ సబ్ స్టేషన్ పనుల సందర్భంగా కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో స్వార్థ ప్రయోజనాల కోసం రహదారులకు శాపముగా మారాయని పలువురు బహిరంగంగా ఆరోపణలు చేస్తున్నారు. విద్యుత్ శాఖ సిబ్బంది పర్యవేక్షణలో స్తంభాలను వేసే సమయంలో ట్రాక్టర్ లకు స్తంభాలను కట్టి తారు, సిమెంట్, కంకర రోడ్డుపై పట్టపగలు ట్రాక్టర్ కట్టుకొని ప్రధాన రహదారుల్లో రొడ్లులపై లాక్కొని వెళ్లడంతో రహదారులకు నష్టం ఏర్పడుతుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎక్కడ అక్కడికి రహదారులకు గుంటలు పడటంతో వాహన దారులు పలు ప్రమాదాలకు గురవుతున్నారు, ఇప్పటి కైన మార్పులు చేసే సమయంలో తగిన జాగ్రత్తలు పాటించాలని పలువురు కోరుతున్నారు

# మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు తప్పవు




**యు.కొత్తపల్లి జూన్ 29 (మనం న్యూస్) :** మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని పిఠాపురం సీఐ శ్రీనివాస్ తెలిపారు జిల్లా ఎస్పీ బిందు మాధవ్ ఆదేశాల మేరకు కాకినాడ సబ్ డివిజనల్ అధికారి పాటిల్ దేవరాజ్ పర్యవేక్షణలో ఆదివారం ఉప్పాడ కాకినాడ బీచ్ రోడ్లో డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు అలాగే వాహనాలు తనిఖీ చేయగా ఐదుగురు మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వారిని గుర్తించి కేసు నమోదు చేయడం జరిగిందన్నారు హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడుపుతున్న వారికి చలానా ను విధించినట్లు తెలిపారు హెల్మెట్ ధరించకపోవడం వల్ల జరుగు నష్టాలపై ద్విచక్ర వాహనదారులకు అవగాహన కల్పించిన జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో కొత్తపల్లి ఎస్సై వెంకటేష్, పోలీస్ సిబ్బంది ఉన్నారు

మనం

సోమవారం 30- 06 - 2025

# సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి టీడీపీ కార్యక్రమం పై దిశా నిర్దేశం





**జంగారెడ్డిగూడెం రూరల్ జూన్ 29ం(మనం న్యూస్):** జంగారెడ్డిగూడెం పట్టణ తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో కొండ్రెడ్డి కిషోర్ ధ్యక్షతన ఈరోజు పట్టణ కార్యాలయంలో కూటమి పాలన ఏడాది పూర్తైన సందర్భంగా సంవత్సరం పాలనలో ఇచ్చిన హామీలను కూటమి పాలన చేసిన సుపరిపాలనలో కేంద్ర పార్టీ ఆదేశాలతో చింతలపూడిశాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ పిలుపు మేరకు పట్టణ అధ్యక్షులు కొండ్రెడ్డి కిషోర్ మాట్లాడుతూ ప్రతి వార్డులో డోర్ 2 డోర్ పర్యటించి పాలనలో ఎన్ని ఇబ్బందులు ఉన్నా కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ లో భాగంగా హామీలు ఫెంక్షన్ లను 3000 నుండి 4000 ఇవ్వడం తల్లికి వందనం ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంత మందికి అందించామని మరియూ భర్త చనిపోయిన నెల రోజుల్లో భార్యకు వచ్చే విధంగా స్పాజ్ విధానం మరియూ ఏడాదికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్ లు రాబోయే రోజుల్లో మహిళలకు ఉచిత బస్సు రైతు భరోసా ఆడబిడ్డ నిధి మరిన్ని హామీలను కూటమి ప్రభుత్వంనెరవేరుస్తుందని కావునా తొలిఅడుగు ఇంటింటి ప్రచారంపై జూలై 2వ తారీకు నుండి ఇంటింటికి తిరిగి ప్రజలకు వివరించాల్సిన విషయాలు ట్రైనింగ్ ఇవ్వడానికి చింతలపూడి కో ఆర్డినేటర్ మోషే వచ్చి వివరాలు తెలిపారు ఈకార్యాక్రమంలో క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ కౌన్సిలర్ నంబూరి రామచంద్రరాజు బిసి కార్పొరేషన్ డైరెక్టర్ చిట్టిబోయిన రామలింగేశ్వర్రావు పెనుమర్తి రామ్ కుమార్ షేక్ ముస్తఫా బొబ్బర రాజ్ పాల్ గుమ్మడి ప్రసాద్ మహంకాళి రాంబాబు గుళ్ళపూడి శ్రీదేవి కంపా రాజేంద్ర కన్నా శ్రీదేవి షేక్ యాకుబ్ రామాంజనేయులు తూటికుంట రాము తూటికుంట దుర్గారావు సుమలత షేక్ నజీర్ బుల్లియ్య మరియూ 29 వార్డు అధ్యక్ష కార్యదర్శులు బూత్ ఇంచార్జులు నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

# సిపిఐ నియోజకవర్గ మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ కరపత్రం ఆవిష్కరణ

**జగ్గయ్యపేట జూన్ 29 మనం న్యూస్ :** జగ్గయ్యపేట పట్టణంలో ఆర్.టి.సి డిపో వద్ద గల పిల్లలమర్రి భవన్ నందు సిపిఐ పార్టీ నియోజకవర్గ మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ పార్టీ శ్రేణులు కరపత్రాని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి అంబోజి శివాజీ మరియు పట్టణ కార్యదర్శి జూనెబోయిన శ్రీనివాసరావు మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ భారతదేశంలో 1925 డిసెంబర్ 26వ తేదిన అవిర్భవించినది. ఆనాటి నుండి సామ్రాజ్యవాద,పెట్టుబడిదారీ,భూస్వామ్య విధానాలకు వ్యతిరేకంగా తాడిత,పీడిత ప్రజల కోసం మరియు కార్మిక,కర్షక వర్గాల ప్రయోజనాల కోసం అలుపెరుగని పోరాటాలు నిర్వహిస్తూనే ఉన్నదన్నారు.దళిత, గిరిజన,మైనారిటీ, బలహీన వర్గాల వారి హక్కుల రక్షణ కోసం,వారి ప్రయోజనాల పరిరక్షణ కోసం, నిర్విరామంగా కృషి చేస్తున్నదన్నారు.బ్రిటీష్ పాలన నుండి దేశానికి విముక్తి కోసం సమరశీల పోరాటాలు నిర్వహించి దేశానికి స్వాతంత్ర్యం సాధించడంలో కీలకపాత్ర పోషించిన్నారు.స్వాతంత్ర్యం అనంతరం భూసంస్కరణల అమలుకోసం పెద్దఎత్తున ఉద్యమాలు నిర్వహించిన్నారు.నిరంకుశ పాలనకు,రజాకార్లకు వ్యతిరేకంగా సాయుధ రైతాంగ పోరాటం ద్వారా 4 వేల మందికి పైగా కమ్యూనిస్టు కార్యకర్తలను,నాయకులను ఉద్యమానికి రక్త తర్పణం అర్పించిన్నారు. మతోన్మాదానికి వ్యతిరేకంగా ఉద్యమిస్తూ, పాలకవర్గాలు తీసుకునే ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా నిరంతరం పోరాటాలు నిర్వహిస్తున్నారు.రాష్ట్రంలో ఇసుక,మద్యం, మైనింగ్ మాఫియాలకు వ్యతిరేకంగా ఎప్పటికప్పుడు ఆందోళనలు నిర్వహిస్తున్నారు. ప్రభుత్వాల నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగా,ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ కోసం ఉద్యమిస్తున్నారు. అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం కోసం పోరాడి విజయం సాధించిదని,టిడ్కో ఇళ్ళు లబ్దిదారులకు కేటాయించాలని అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ స్థలాలు ప్రభుత్వ పథకాలు అందించాలని, పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్, విద్యుత్, ఆస్తిపన్ను, నీటి పన్ను మరియు చెత్తపన్ను విధింపునకు వ్యతిరేకంగా రాజీలేని పోరాటాలు నిర్వహిస్తూనే ఉందన్నారు.సిపిఐ పార్టీ అధికారం ఉన్నా లేకున్నా నిత్యం ప్రజా సమస్యలపై ఉద్యమిస్తున్నే ఉందన్నారు.అక్రమ కేసులకు, అరెస్టులకు, నిర్బంధాలకు, జైలు జీవితాలకు భయపడకుండా ప్రజల పక్షాన నిలుస్తూ ఉద్యమాలను కొనసాగిస్తున్నారు.పేద, మధ్య తరగతి ప్రజలపై భారం మోసే పెట్రోల్, డీజిల్, గ్యాస్, విద్యుత్ చార్జీలు, నిత్యావసరాల ధరల పెరుగుదలను అరికట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ సచివాలయాల వద్ద ఆందోళనలు నిర్వహించిన్నారు.ప్రభుత్వాల దమనకాండను ఎదుర్కొంటూ,అక్రమ కేసులకు,అరెస్టులకు బెదరకుండా ఈనాటికీ ప్రజల పక్షాన నిలిచి పోరుసల్పిస్తూనే ఉందన్నారు.నిత్యం ప్రజల పక్షాన నిలబడి ప్రజా పోరాటాలు నిర్వహిస్తున్న సిపిఐ పార్టీ నియోజకవర్గ మహాసభలు 2025 జులై 4 శుక్రవారం న జరుగనున్నాయనన్నారు.ఈ మహాసభలలో పలు సమస్యలపై చర్చించి భవిష్యత్తు ఉద్యమాన్ని నిర్మించుకోనేలా ఈ మహాసభ వేదిక కానున్నారు.ఈ మహాసభల నిర్వహణకు ఆర్ధిక సహకారాన్ని అందించి మహాసభలను జయప్రదానికి సహకారం అందించవలసినదిగా ప్రతి ఒక్క పార్టీ సభ్యులను,పార్టీ అభిమానులకు విజ్ఞప్తి చేస్తూ కర్రపత్రాని విడుదల చేసారు.ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ పట్టణ నాయకులు పోతుపాక వెంకటేశ్వర్లు,షేక్ అసదుల్లా,మాశెట్టి రమేష్,మెటికల శ్రీనివాసరావు,నీలకంఠం శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# కార్పొరేట్ స్కూల్లో కాలేజీలలో ఫీజులు నియంత్రించాలి

**పాలకొల్లు, జూన్ 29,మనం ప్రతినిధి :** రాష్ట్ర లో ఉన్న ప్రైవేటు విద్య సంస్థలు పై ఆర్ కే జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ముద్దాడ గణేష్ భవాని యాదవ్ ఆగ్రహం విద్య హక్కు చట్టం అమలు చేయాలని ప్రైవేట్ కార్పొరేట్ స్కూల్లో కాలేజీలలోఫీజులు నియంత్రించాలని, ఫీజుల బోర్డులు ఏర్పాటు చేయాలనిప్రైవేట్ కార్పొరేట్ సంస్థల్లో విద్యను వ్యాపారంగా చేయకూడదు అని యూనిఫార్మ్ అమ్మకూడదు సాక్షులు బెల్టులు అమ్మకూడదు బుక్స్ నోట్బుక్స్ అమ్మకూడదు అని ఈ ప్రజా ఉద్యమంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కలిగి ఉండాలి అని కోరారు.విద్యార్థులు తల్లిదండ్రులు మధ్యతరగతి కార్మికుల కర్షకుల కుటుంబాలు ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.. ప్రభుత్వాలు ఎన్ని జీవోలు ఇచ్చినా వాటిని ప్రైవేటు పాఠశాలల్లో & కళాశాలలో చదువుతున్న పేద మధ్యతరగతి విద్యార్థులకు వాటి ఫలాలు అందడం లేదు అని అన్నారు. ఇప్పటికైనా ప్రవేటు విద్యా సంస్థలు ప్రభుత్వం నిబంధనలకు అనుగుణంగా ప్రభుత్వం ఇచ్చిన జీవోలను గౌరవించి వాటిని అమలు చేయాలని లేనియడల అటువంటి ప్రైవేటు విద్య సంస్థల పై ఉధృతమేన ఉద్యమం చేయడానికి వెనుకాడబోమని హెచ్చరించారు ప్రైవేటు పాఠశాలల్లో. కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు 25 % మంది బీసీ. ఎస్ సి. ఎస్ టి . మరియు ఆర్థికంగా వెనుకబడిన వర్గాల పిల్లలకు ఉచిత విద్యా విధానాన్ని అమలు చేయాలని. అలా చెయ్యని ప్రైవేటు పాఠశాల. కళాశాల.అనుమతులను వెంటనే రద్దు చేయాలని .ఆర్ .కే .జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ అన్ని జిల్లాలో తిరిగి నిబంధనలకు విరుద్ధంగా పని చేస్తున్న విద్యా సంస్థల పై కఠినంగా వ్యవహరిస్తాము అని అన్నారు ఈ సందర్భంగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం జన గణనలో కుల గణన చేయాలి అని తీర్మానం చేయాలి అని స్థానిక సంస్థల ఎన్నికలలో 50% రాజకీయ రిజర్వేషన్లు అమలు చేయాలని.. బీసీ రాజకీయ రిజర్వేషన్లు ఏ. బి. సి. డి లుగా జనాభా దామాషా ప్రకారం అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.



## నాసిరకంగా కళింగల నిర్మాణ పనులు

### -పట్టించుకోని ఇరిగేషన్ అధికారులు





**గొల్లప్రోలు జూన్29, మనం న్యూస్ :** గొల్లప్రోలు పట్టణ పరిధి సూరంపేట వద్ద ఓబంధ కాలువ గట్టు,కల్వర్టు నిర్మాణ పనులలో నాసిరకంగా జరుగుతున్నాయని రైతులు ఆరోపిస్తున్నారు.రైతుల శ్రేయస్ కోసం ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చొరవతో పిబిసి కాలువ (ఓబంధ) కాలువ గట్టు పటిష్టత,కళ్ళంగల అభివృద్ధి పనులను 26 లక్షల రూపాయలు నిధులతో చేపట్టారు. అయితే ఈ కల్వర్టు పనులు నాసికంగా జరుగుతున్నాయని రైతులు ఆరోపిస్తున్నారు. నిర్మాణ పనుల్లో సక్రమంగా సిమెంటు వాడకపోవడంతో వరదలు సమయంలో తూరలు కొట్టుకుపోయే ప్రమాదం ఉందని రైతుల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.సంబంధిత అధికారులు పర్యవేక్షించకపోవడంతో కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంగా పనులు నిర్వహిస్తున్నారని తెలుపుతున్నారు. వరద సమయంలో ఉధృతంగా ప్రవహించే నీరు దిగువకు విడుదలయ్యేలా ఇంజనీరింగ్ అధికారుల సూచనల మేరకు పాటిష్టంగా పనులు నిర్వహించాల్సిన కాంట్రాక్టర్ అంచనాలకు విరుద్ధంగా లోపభూయిష్టంగా పనులు చేపడుతున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా నాణ్యతకు త్రిలోదకాలు ఇస్తూ ప్రజాధనాన్ని అడ్డగోలుగా కాంట్రాక్టర్ దోచుకుంటున్నారని రైతులు తెలుపుతున్నారు.పిబీసీ కాలువ కలింగల వద్ద తూతూ మంత్రంగా జరుగుతున్న పనులకు అడ్డుకట్ట వేసి పారదర్శకంగా పనులు జరిగేలా జిల్లా ఉన్నతాధికారులు తగు చర్యలు తీసుకోవాలని రైతులకు కోరుతున్నారు.

## వృద్ధురాలి మృతి

### చివరి చూపునకు రాని బంధువులు



**జంగారెడ్డిగూడెం రూరల్ జూన్ 29(మనం న్యూస్) :** అంత్యక్రియలు నిర్వహించిన సీతామహాలక్ష్మి ఆశ్రమ నిర్వాహకుడు శేఖర్ మానవ సంబంధాలు దిగజారిపోతున్నయే తెలిపేందుకు ఈ ఘటన నిదర్శనం అని జంగారెడ్డిగూడెం లోని సీతామహాలక్ష్మి ఆశ్రమం లో ఉంటున్న కోడూరు శకుంతల 94 ఆదివారం మృతి చెందారు మూడేళ్ల క్రితం ఆమెను కుటుంబ సభ్యులు వృద్ధాశ్రమంలో చేర్పించారు ఆమె మరణ వార్తను బంధువులకు తెలియజేసిన ఎవరు రాలేదని చివరకు తామే అంతేక్రియలు నిర్వహించామని ఆశ్రమ నిర్వాహకుడు జైయవరపు శేఖర్ తెలిపారు దీంతో అయిన వారందరూ ఉన్న ఎవరూ లేని అనాధల ఆమె ఈ లోకాన్ని విడిచారు అన్నారు.

## సుపరిపాలనలో తొలి అడుగు

### కార్యక్రమంలో జిల్లా నేతలు



**జంగారెడ్డిగూడెం రూరల్ జూన్ 29(మనం న్యూస్) :** జంగారెడ్డిగూడెం మండలం శ్రీనివాసపురం గ్రామ ప్రాంతానికి చెందిన టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి డా. దాసరి శ్యామ్ చంద్ర శేషు ఈరోజు మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ్య అతిధిగా రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ అధ్యక్షతన నారా లోకేష్ నేతృత్వంలో జరిగిన సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో ఏలూరు జిల్లా నుంచి ఎమ్మెల్యేలు ఎంపీ ముఖ్య నేతలు హాజరయ్యారు . ఈ కార్యక్రమంలో రాష్ట్ర గృహ నిర్మాణ సమాచార శాఖామంత్రి కొలుసు పార్థసారధి రాష్ట్ర అధికార ప్రతినిధి డా. దాసరి శ్యామ్ చంద్ర శేషు మాజీ ఎమ్మెల్యే గంటా మురళి కోళ్ల నాగేశ్వరరావు తదితరులు ఒకే చోట ఆశీనులయ్యారు. దీనిలో జిల్లా నుంచి ఎంపీ పుట్టా మహేష్ యాదవ్ ఎమ్మెల్యేలు చింతమనేనిని ప్రభాకర్ బడేటి రాధాకృష్ణయ్యఇంచార్జీలు గన్ని వీరంజనేయులు బోరాగం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు ఈసందర్భంగా జులై 2 వ తేదీ నుంచి నెల రోజుల పాటు బూత్ లెవెల్ నుంచి మంత్రులు వరకు ప్రతి ఒక్కరు ఏడాదిలో జరిగిన అభివృద్ధి సంక్షేమం పై ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలకు వివరించాలని అధినేత దిశానిర్దేశం చేసారని శేషు తెలిపారు మన ప్రాంతానికి చెందిన యువ నాయకుడు ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొనడం సంతోషించే విషయమని టిడిపి నాయకులు కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేశారు

## ప్రజలకు 24 గంటలు నాణ్యమైన వైద్యం అందించడమే లక్ష్యం



**తాళ్లపూడి, 29 జూన్ (మనం న్యూస్ ) :** అన్ని వైద్య విబాగాలతో పాటు ఆరోగ్యశ్రీ కలిగిన ఏకైక ఆసుపత్రి తాళ్లపూడి లోని శ్రీ సాయి స్ఫూర్తి హాస్పిటల్ అని 24 గంటల పాటు వైద్య సౌకర్యాలు అందుబాటులో వుంటున్నామని ఆస్పత్రి సి.ఈ.ఓ గూడా విజయ రాజు పేర్కొన్నారు. వేగేశ్వరపురం గ్రామం లో ఆదివారం ప్రజల కోసం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. డా.వి.టి వర్మ, డా.రామారావు, డా.మౌనిక, డా.వందన లు శిబిరం లో వైద్య పరీక్ష లు చేపట్టి అనంతరం మందులు అంద చేసారు. స్థానిక సర్పంచి కోమ్మిరెడ్డి పరసురామారావు శిభిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మేనేజింగ్ పార్టర్ ఎల్. సుధీర్ కుమార్, హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మఠం శివాలయం పునర్నిర్మాణ పనులకు రెండు లక్షల 16 వేల విరాళం



**జగ్గయ్యపేట జూన్ 29 మనం న్యూస్ :** జగ్గయ్యపేట పట్టణంలోని పాలేటి ఒడ్డున పెంచేసి ఉన్న శివ పంచాయతన క్షేత్రం మఠం శివాలయం సంపూర్ణ కృష్ణ శిలలతో జరుగుతున్నపునర్నిర్మాణ పనులకు పట్టణానికి చెందిన ప్రముఖులు మామిడి జ్ఞానేశ్వర్ , లక్ష్మి ల కుమారులు మామిడి నాగరాజు, మామిడి నరేష్ (పట్కరి ఖత్రి) మరియు వీరి కుటుంబ సభ్యులు సంయుక్తంగా 2 లక్షల 16 వేల 116 రూపాయల విరాళాన్ని ఆలయ కమిటీ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు ఆయురారోగ్య అష్టైశ్వర్యాలతో పంచాయతన సహిత శివానుగ్రహం కంచి పీఠాధిపతుల ఆశీస్సుల తో ఆయురారోగ్యాష్టైశ్వర్యాలతో ఉండాలని ఆలయ నిర్మాణ నిర్వాహకులు ఆశీస్సులు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణ కమిటీ ప్రతినిధులు సంక భాస్కరరావు, సారథి తదితరులు పాల్గొన్నారు.

## జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలి : డివైఎఫ్ఐ



**జంగారెడ్డిగూడెం రూరల్ జూన్ 29 (మనం న్యూస్) :** జంగారెడ్డిగూడెం ప్రజాసంఘాల కార్యాలయంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యకర్తల సమావేశం ఆదివారం ఏర్పాటు చేశారు. జిల్లా కార్యదర్శి జి సూర్యకిరణ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి చేసుకున్నారని జాబ్ క్యాలెండర్ విడుదల చేయలేదని విమర్శించారు వెంటనే జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు పాల్గొన్నారు.

## గొల్లప్రోలులో జులై 2 వైసిపి సర్వసభ సమావేశం



వంగా గీతా విశ్వనాథ్

**గొల్లప్రోలు, జూన్ 29 మనం న్యూస్ :** గొల్లప్రోలు నగర పంచాయతీ పరిధి సత్యకృష్ణఫంక్షన్ హాల్ లో జూలై.2 బుధవారంకాకినాడ మాజీ ఎంపీ పిఠా పురం వైయస్సార్ పార్టీ ఇంచార్జ్ వంగాగీతావిశ్వనాథం ఆధ్వర్యంలో కాకినాడ జిల్లా వైయస్సా ర్ పార్టీ సర్వసభ సమావేశమునకు వైయస్సార్ పార్టీ కుటుంబ సభ్యులు జిల్లా వ్యాప్తంగా తరలిరావాలని కాకినాడ మాజీ ఎంపీ.పిఠాపురంవైసిపి ఇంచార్జి వంగాగీతా విశ్వనాథం పిలుపునిచ్చారు ప్రియతమ నేత మాజీముఖ్య మంత్రి జగన్ మోహన రెడ్డి ఆదేశాల మేరకు మాజీ ఎంపీ వంగా గీత నిర్వహిస్తున్న సర్వసభ సమావేశానికి ముఖ్య అతిథులుగా వైయస్సార్సీపి రీజినల్ కోఆర్డినేటర్ శాసనమండలిప్రతిపక్ష నేత మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ ఇవి చేయుచున్నట్లు పిఠాపురం వైసిపి ఇంచార్జ్ వంగాగీతా విశ్వనాథం విలేకరుల సమావేశంలో వెల్లడించారు అలాగే ఈ కార్యక్రమానికివైయస్సార్ పార్టీ కాకినాడ జిల్లా అధ్యక్షులు మాజీ మంత్రి దాడిశెట్టి రాజా మాజీ మంత్రి కురసాల కన్నబాబు కాకినాడ మాజీ శాసనసభ్యుడు ద్వారంపూడి చంద్రశే ఖర్ రెడ్డిప్రముఖులుపార్టీ పెద్దలు గ్రామసర్పంచ్ లు జడ్పీటీసీ లు పిఠాపురం నియోజకవర్గం మున్సిపల్ కౌన్సిలర్లు చైర్మన్లు పంచాయతీ మెంబర్లు జగన్మోహన్ రెడ్డి పార్టీ అభిమానులు కార్యకర్తలు మిగిలిన వైయస్సార్ పార్టీ మిత్రమండలి సభ్యులు ఈ కార్యక్రమానికి విచ్చేసి జయప్రదం చేయవలసిందిగా కాకినాడ మాజీ ఎంపీ పిఠాపురం వైయస్సార్ పార్టీ ఇంచార్జ్ వంగా గీతా విశ్వనాథం సమావేశం ద్వారా పిలుపునిచ్చారు..

## కళల ద్వారా సులువుగా ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చు

### ప్రముఖ మనస్తత్వవేత్త శ్యామ్ జాదూగర్.



**ఆత్రేయపురం జూన్ 29 మనం న్యూస్.** విద్యార్థులు వారి చదువుతో పాటు వారికి ఇష్టమైన కళలలో నైపుణ్యం పొందడం ద్వారా వారు చేరుకోవాలనే లక్ష్యాలు సులువుగా చేరుకోవచ్చని ప్రముఖ మనస్తత్వవేత్త చింతా శ్యామ్ కుమార్ (శ్యామ్ జాదూగర్) అన్నారు. దీనిని డాన్స్ లో విశేష ప్రతిభ కనబరుస్తూ అందరి చేత మన్ననలను పొంది ఈ మధ్యకాలంలో పదో తరగతిలో ఉత్తమమైన ఫలితాలను సాధించి త్రిబుల్ ఐటీ కి ఎంపిక అయిన అను సకల కళల ఉచిత శిక్షణా కేంద్రం చిన్నారులు పెండం నాగేశ్వరి, కోపెల్ల భారతి లు రుజువు చేశారని, వీరిని నేటి విద్యార్థులు ఆదర్శంగా తీసుకుని ముందుకు వెళ్లాలని శ్యామ్ నేటి విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారిని అన్నపూర్ణ డే కేర్ హోమ్ లో ఘనంగా సత్కరించారు. అనంతరం విద్యార్థులు భారతి, నాగేశ్వరి లు మాట్లాడుతూ మేము ఒక ప్రక్క డాన్స్ నేర్చుకుంటూ మాలోని మానసిక ఒత్తిడి తగ్గించుకుని సరైన ప్రణాళిక తో మేము త్రిబుల్ ఐటీ లో సీట్ సాధించగలిగామని అన్నారు. అనంతరం చిన్నారులు, వృద్ధులకు మ్యాజిక్ ఫ్యామిలీ ఏర్పాటుచేసిన అల్పాహారాన్ని సేవ చేసి వారి ఆనందాన్ని వృద్ధులతో పంచుకున్నారు. కార్యక్రమంలో మ్యాజిక్ ఫ్యామిలీ సభ్యులు శ్యామ్, అన్నపూర్ణ, డాక్టర్ మోహిత్, తేజశ్రీ లు పాల్గొన్నారు.

## రత్నం కుటుంబానికి జక్కంపూడి రాజా పరామర్శ



**రాజమహేంద్రవరం రూరల్, మనం న్యూస్. జూన్ 29 :** రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గం లోని కడియం మండలం, బుర్రిలంక గ్రామనికి చెందిన రత్నం వెంకట రామారావు(బాబులు) ఇటీవల అనారోగ్యం తో మృతి చెందారు. నర్సరీ అసోసియేషన్ అధ్యక్షుడు రత్నం అయ్యప్ప కు చిన్నాన్న అయిన రామారావు మృతి కి రాజానగరం ఎమ్మెల్యే జక్కంపూడి రాజా సంతాపం తెలిపారు. అలాగే వారి కుటుంబ సభ్యులు రత్నం సూరిబాబు, అసోసియేషన్ ట్రెజరర్ రత్నం బాబ్జి లను రాజా పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమం లో కడియపుసావరం మాజీ సర్పంచ్ సాపి రెడ్డి సూరిబాబు,స్వామి వైద్యాలయ డాక్టర్ పరిమి చినబాబు,రత్నం శ్రీకృష్ణ, తడల రమణ, పులగం చిట్టిబాబు, నాగిరెడ్డి చిన్ని, కొత్తపల్లి నాగు, రాంబాల దుర్గయ్య, దాసరి రాము, దిండి భాస్కర్ రావు తదితరులు పాల్గొన్నారు.ం

## ఇంగ్లీష్ గ్రామర్ బేసిక్స్ మరియు స్పోకెన్ ఇంగ్లీష్ లో ఉచిత శిక్షణ



**రాజమహేంద్రవరం,మనం న్యూస్, జూన్ 29 :** రాజమండ్రి ప్రభుత్వ అటానమస్ కళాశాల లోని ఇంగ్లీష్ విభాగం ద్వారా జులై 1 నుండి 31 వరకు “ఇంగ్లీష్ గ్రామర్ బేసిక్స్ మరియు స్పోకెన్ ఇంగ్లీష్ లో ఉచిత శిక్షణ” తరగతులు నిర్వహించ బడుతున్నవని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రామచంద్ర ఆర్. కే. తెలియజేశారు. ఇంటర్మీడియట్ విద్యార్హత కలిగిన గృహిణులు మరియు డిగ్రీ డ్రాపవుట్ విద్యార్థులు ఇందుకు అర్హులని, వారు ఇంగ్లీష్ డిపార్ట్మెంట్ నందు తమ పేర్లు నమోదు చేసుకోవాలని తెలియజేశారు. దీనికి సంబంధించిన పోస్టర్ ను ప్రిన్సిపాల్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ డి. శ్రీరామ మూర్తి, ఇంగ్లీష్ లెక్చరర్ డాక్టర్ నూజిళ్ళ శ్రీనివాస్ మరియు ఇంగ్లీష్ శాఖకు చెందిన ఇతర లెక్చరర్లు పాల్గొన్నారు. సమాచారం కొరకు 9493848186, 7981862200 సంప్రదించాలన్నారు.

## ఆర్ట్స్ కాలేజ్, రాజమండ్రి విద్యార్థుల విజయ పరంపర

### – పీజీసెట్‌లలో 200 మంది పైగా ర్యాంకులు సాధించటం గర్వకారణం



**రాజమహేంద్రవరం, మన న్యూస్, జూన్ 29 :** గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ (ఆటోనమస్), రాజమండ్రి తన విద్యా ప్రతిభను మరోసారి నిరూపించుకుంది. 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి నిర్వహించిన పీజీ ప్రవేశ పరీక్షలైన ఏపీ ఐసెట్, ఏపీ పీజీ సెట్, సి యు సెట్, ఏపీ ఈ డి సెట్(AP ICET, APPGCET, CUCET, AP EDCET)లలో ఈ కళాశాలకి చెందిన 200 మంది పైగా విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులు సాధించడం గర్వకారణమన్నారు. వీరి విజయానికి ముఖ్య కారణం వేసవి సెలవులలో ప్రత్యేకంగా నిర్వహించిన పీజీ కోచింగ్ తరగతులు మరియు అధ్యాపకుల నిబద్ధతతో కూడిన మార్గనిర్దేశం. ఈ కోర్సుల ద్వారా విద్యార్థులకు సమగ్ర దిశానిర్దేశం అందించబడింది.

# చైతన్యవంతులైన ప్రజలు జనవిజ్ఞాన వేదిక సభ్యులుగా చేరాలి



**రాజమహేంద్రవరం, మనం న్యూస్, జూన్ 29 :** చైతన్యవంతులైన ప్రజలు జనవిజ్ఞాన వేదిక సభ్యులుగా చేరాలని జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కే భీమయ్య, ఎన్ రవిబాబు పేర్కొన్నారు. ఆదివారం స్థానిక దానవాయిపేట ప్రదీప్ డయాబెటిస్ హాస్పిటల్ వద్ద జరిగిన జన విజ్ఞాన వేదిక తూర్పుగోదావరి జిల్లా జిల్లాకార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ రవిబాబు మాట్లాడుతూ జనవిజ్ఞాన వేదిక గత 38 సంవత్సరాలుగా తెలుగు ప్రజలతో స్నేహ సంబంధాలు కొనసాగిస్తూ, ప్రజలు శాస్త్రీయంగా ఆలోచించాలని, మానవత్వంతో జీవించాలని ఆకాంక్షిస్తూ శాస్త్ర ప్రచారంతో ప్రజలను చైతన్యవంతం చేస్తుందని, విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంచడానికి ఉచిత వేసవి శిక్షణ శిబిరము మరియు చెకుముకి సైన్స్ పరీక్ష, సెమినార్లు నిర్వహిస్తుందన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి కే. భీమయ్య మాట్లాడుతూ జీవుల జన్యు నిర్మాణం గురించి, వచ్చే రోగాల గురించి వాటి చికిత్స గురించి ఎంతో ముందుకు వెళ్లాము. కానీ ఇంకా మన సమాజంలో అశాస్త్రీయ భావజాలం రాజ్యమేలుతూనే ఉన్నదని దీనికి సైన్సు అందిస్తున్న ఫలితాలు సామాన్యుని వద్దకు చేరకపోవడమే కారణమని తెలిపారు. సైన్స్ ఇప్పటికీ పాఠ్య గ్రంథాలలో వుంది తప్ప జీవన విధానంగా మారలేదు అన్నారు. కోశాధికారి జి. తాతారావు మాట్లాడుతూ సైన్స్ అవగాహన పెంచడం ద్వారా సామాన్యులు సైన్స్ ఫలితాలను అందుకోవాలనే ఆలోచనలో నుంచి రాష్ట్రంలో జనవిజ్ఞాన వేదిక ఏర్పడిందని ప్రజలు ఆదరించాలని కోరారు. ఈ సందర్భంగా జనవిజ్ఞాన వేదిక సభ్యత్వ క్యాంపెయిన్ పోస్టర్ ను కరపత్రమును జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కే భీమయ్య, ఎన్ రవిబాబు మరియు జెవిపి జిల్లా నాయకత్వం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి జి . తాతారావు, జిల్లా నాయకులు డాక్టర్ సి. ప్రదీప్, ఏ. ఎన్. సుధారాణి కె. రంగవల్లి, బి. ఎస్ వి .వి. ప్రసాదరావు, సి. హెచ్. నిశ్చల్, కె.వి .గణేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ నిరోధకానికి తిలోదకాలు

ఒకరోజు హడావుడికే పరిమితమైన శానిటేషన్ అండ్ హెల్త్ ఎన్ఫోర్స్మెంట్ టీమ్స్

ప్లాస్టిక్ నిషేధంలో అధికారుల చర్యలు శూన్యం ..?

యథావిధిగా వ్యాపారాలు...రాజ్యమేలుతున్న ప్లాస్టిక్

పడకేసిన పాల్యూషన్ బోర్డ్..

జూలై 3 అంతర్జాతీయ ప్లాస్టిక్ రహిత దినోత్సవం అమలయ్యేనా..!








*ప్రపంచాన్ని పట్టిపీడస్తున్న పెద్ద సమస్యల్లో ప్లాస్టిక్ వస్తువుల వాడకం ఒకటి. ప్లాస్టిక్ భూమిలో త్వరగా కలిసిపోకుండా వందల సంవత్సరాలు ఉంటుంది. తద్వారా పర్యావరణ కాలుష్యం జరిగి అన్ని జీవరాశులకు పెద్ద ప్రమాదం పొంచిఉంది. భూమి, సముద్రం ఎక్కడ చూసినా ప్లాస్టిక్తో చేసిన వస్తువులు కుప్పలు కుప్పలుగా కనిపిస్తుంటాయి. అయితే, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటున్నాయి. ప్లాస్టిక్ కవర్ల వాడకాన్ని నిషేధించాయి. కానీ, ప్లాస్టిక్ వాటర్ బాటిల్స్ వాడకం పెరిగిపోతుంది.*

**రాజమహేంద్రవరం, మనం న్యూస్, జూన్ 28 :** ప్లాస్టిక్ కాలుష్యం భూతంలా భయపెడుతోంది. ఇల్లు, వాకిలి, వీధి, డ్రైనేజ్, కాల్వలు, చెరువులు, నదుల నుంచి సాగరాల వరకు ప్లాస్టిక్ కమ్మేస్తోంది. కాలువలు, నదుల ద్వారానే ఏటా 1.5 కోట్ల మెట్రిక్ టన్నుల ప్లాస్టిక్ సముద్రాల్లోకి చేరుతున్నట్లు అధ్యయనాలు చెబుతున్నాయి. ప్లాస్టిక్ కారణంగా ఏడాదికి సుమారు 10 లక్షల మంది ప్రాణాలు కోల్పోతున్నారు. ఈ విపత్తును ఎదుర్కోవడానికి కేంద్రం. రాష్ట్రాలు ప్లాస్టిక్పై యుద్ధం ప్రకటించినప్పటికీ క్రింది స్థాయి అధికారుల అలసత్వం కారణంగా నీరుగారిపోతుంది.

### అధికారుల ఆదేశాలకు తూట్లు...

ప్రజారోగ్యానికి, పర్యావరణానికి పెనుభూతంలా మారిన ఒకసారి వినియోగించి పడేసే (సింగిల్ యూజ్) ప్లాస్టిక్ వస్తువులపై నిషేధం ఉన్నప్పటికీ మున్సిపల్ అదనప కమిషనర్, మునిసిపల్ హెల్త్ ఆఫీసర్, సంబంధిత అధికారుల అలసత్వం కారణంగా ప్లాస్టిక్ రాజ్యమేలుతుంది. జూలై నెల 3న ప్లాస్టిక్ రహిత దినోత్సవాన్ని పురస్కరించుకుని కమిషనర్ కేతన్ గార్గ్ నగరపాలక సంస్థ కార్యాలయంలోని తన ఛాంబర్ లో పబ్లిక్ హెల్త్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. స్పెషల్ ఆఫీసర్లు తమ వార్డు పరిధిలో విస్తృతంగా పర్యటించి.. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ అమ్మే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ బృందాలు పొల్యూషన్ కంట్రోల్ బోర్డుతో కలిసి విధులు నిర్వహిస్తాయన్నారు. ఈలోపు ఆయన ట్రాన్స్ఫర్ కావడంతో ఆయన ఆశయాలకు తూట్లు పడ్డాయి.

### ప్లాస్టిక్ తో పొంచి ఉన్న ప్రమాదం...

ప్లాస్టిక్ కవర్లలో మానవ ఆరోగ్యానికి హాని కలిగించే బిస్ఫినాల్ ఎ (%ద్బీూా%), థాలేట్స్ మరియు ఫ్లేమ్ రిటార్డెంట్స్, ఒబెసో జెన్స్ వంటి రసాయనాల కారణంగా పకృతి పూర్తిగా దెబ్బతింటుంది. ఈ రసాయనాలు ప్లాస్టిక్ నుండి బయటకు వెళ్లి ఆహారం లేదా పానీయాలలోకి చేరి హార్మోన్ల అసమతుల్యత, పునరుత్పత్తి సమస్యలు మరియు క్యాన్సర్ వంటి ఆరోగ్య సమస్యలను కలిగిస్తాయి. ప్లాస్టిక్ కాలుష్యం కారణంగా ఏటా 10 లక్షలమంది ప్రాణాలు కోల్పోతున్నట్లు అధ్యయనాలు చెబుతున్నాయి.

### అధికారుల చర్యలు శూన్యం...

ప్లాస్టిక్ నిషేధాన్ని కఠినంగా అమలుపరచాల్సిన అధికారులు చర్యలు శూన్యంగా మారాయి. ప్లాస్టిక్ నిషేధానికి సంబంధించి మున్సిపల్ మరియు పోలీసు అధికారులతో కూడిన 5 %ూఎజు% (శానిటేషన్ అండ్ హెల్త్ ఎన్ఫోర్స్మెంట్ టీమ్స్) బృందాలు నిబంధనలకు నీరు గారుస్తున్నారు. కేవలం ఒక్కరోజు హడావుడి చేస్తూ రెండు టన్నుల ప్లాస్టిక్ పట్టుకుని హడావుడి చేసి చేతులు దులుపుకున్నారు. నగరంలో మాంసపు దుకాణాలు, టిఫిన్స్ తదితర వ్యాపారాల వద్ద అధికారుల కళ్ళముందే సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్లను వినియోగిస్తున్నప్పటికి చర్యలు తీసుకోలేని పరిస్థితి దాపురించింది.

### యథావిధిగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వ్యాపారాలు..

అధికారుల అలసత్వం కారణంగా సింగిల్ యూస్ ప్లాస్టిక్ వ్యాపారాలు యదేచ్ఛగా సాగుతున్నాయి. సంబంధిత అధికారులకు నెలకు నయనో.. బయానో.. ముట్ట చెప్పడం ద్వారా పబ్లిక్ గానే కవర్లు వినియోగిస్తున్నారు.

### టిఫిన్లకు, మాంసానికి అమ్ముడైపోతున్న సిబ్బంది..

క్రింది స్థాయి సిబ్బంది హొటల్స్ మరియు చికెన్ మటన్ షాపుల వద్ద బహిరంగంగానే ప్లాస్టిక్ కవర్లు వినియోగిస్తున్నప్పటికీ వారిచ్చే టిఫిన్లకు మాంసానికి అమ్ముడైపోయినట్లు పలువురు ఆరోపిస్తున్నారు. ఉన్నత స్థాయి అధికారులు షాపులపై రైడ్ చేస్తున్నారన్న సమాచారమిచ్చి స్వామి బత్తిని చాటుకుంటున్నారు. దీంతో సంబంధిత అధికారులు రైడ్ చేసినప్పటికీ పూర్తిస్థాయిలో ప్లాస్టిక్ లభించక వెన్ను తిరిగిన రోజులు అనేకం.

### పడకేసిన పొల్యూషన్ బోర్డ్ ...

75 మైక్రానుల కన్నా తక్కువ మందం ఉన్న సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులపై కేంద్ర ప్రభుత్వం నిషేధం విధించింది. మానవాళికి ప్రమాదకరంగా మారిన ప్లాస్టిక్ ను వినియోగించడం ద్వారా జరిగే అనర్థాలపై ప్రజలకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తూ.. వారి నుంచి అభిప్రాయాలు సేకరించాల్సిన బాధ్యత పొల్యూషన్ బోర్డుకు ఉన్నప్పటికీ ఏ ఒక్కరోజు కూడా చర్యలు చేపట్టిన పాపాన పోలేదు.

### ప్లాస్టిక్ తో పూడుకుపోతున్న డ్రైన్లు..

ప్లాస్టిక్ వ్యర్థాలను కాలువల్లో పడవేయడం వల్ల మురుగునీరు పారుదలకు అడ్డుపడి.. వర్షాల సమయంలో డ్రైనేజీలు పొంగి రోడ్లపై ప్రవహిస్తున్నాయి. దీంతో పలు సమస్యలు తలెత్తుతున్నాయన్నారు.

### నిషేధించిన వస్తువులు ఇవే..

క్యారీ బ్యాగులు, 75 మైక్రానుల మందం కన్నా తక్కువున్న ప్లాస్టిక్ వస్తువులు, ప్లాస్టిక్ బాటిళ్లు, ఇయర్ బడ్స్, పుల్లలు, జెండాలు, ఐస్క్రీమ్ పుల్లలు, డెకరేషన్కు వినియోగించే థర్మోకోల్ షీట్లు, ప్లేట్లు, కప్పులు, గ్లాసులు, ఫోర్క్స్, చెంచాలు, స్ట్రాలు, స్వీటు బాక్సులు, సిగరెట్ పెట్టెలకు చుట్టే కవర్లు, ప్లాస్టిక్ ఆహ్వాన పత్రికలు, పీవీసీ బ్యానర్లు వంటి వస్తువులపై నిషేధం వర్తిస్తుంది.

# మద్యం రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి

## – తూర్పు గోదావరిలో నవోదయం 2.0 పై ప్రొహిబిషన్& ఎక్సైజ్ కమిషనర్ మరియు ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ రాహుల్ దేవ్ శర్మ, ఐ పి ఎస్ సమీక్ష



**రాజమహేంద్రవరం, మనం న్యూస్, జూన్ 29 :** నవోదయం 2.0 అమలు మరియు పురోగతిని జిల్లా అధికారులు మరియు అన్ని స్టేషన్ హౌస్ అధికారులతో సమీక్షించడానికి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కమిషనర్ మరియు ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ రాహుల్ దేవ్ శర్మ ఆదివారం తూర్పు గోదావరి జిల్లాను సందర్శించారు. తూర్పు గోదావరిని అక్రమ స్వేదన (%×ణ%) మద్యం రహిత జిల్లాగా మార్చాలనే లక్ష్యంతో జిల్లా అంతటా దాడులు మరియు అమలు కార్యకలాపాలను ముమ్మరం చేయవలసిన అవసరాన్ని కమిషనర్ మరియు డైరెక్టర్ సమీక్షా సమావేశంలో నొక్కి చెప్పారు. అక్రమ మద్యం తయారీలో పాల్గొన్న నల్ల బెల్లం సరఫరాదారులపై తగిన చట్టపరమైన నిబంధనల కింద కేసులు నమోదు చేయాలని నిర్దిష్ట సూచనలు ఇవ్వబడ్డాయి. పునరావృత నేరస్థులు మరియు అలవాటుగా ఉల్లంఘించేవారిని సమర్థవంతంగా ఎదుర్కోవడానికి ప్రివెంటివ్ డిటెన్షన్ (%ూణ%) చట్టం కింద నిర్బంధాలను పెంచాలని కూడా అధికారులను ఆదేశించారు.

**కల్తీ మద్యం అవగాహన కలిగి ఉండాలి ...**

అధికారం కలిగిన మరియు లైసెన్స్ పొందిన రిటైల్ దుకాణాల నుండి మాత్రమే మద్యం కనుగోలు చెయ్యాలని, మద్యం బాటిల్ మూత తెరిచి ఉన్నా, మూత లేకుండా ఉన్నా, లేదా తారుమారు చేయబడినా మద్యం కల్తీ అయ్యే అవకాశం ఉందన్నారు. తక్కువ ధరకు లేదా ఆకర్షణీయమైన మద్యం ఆఫర్ల కోసం పడిపోకండి, అవి చట్టవిరుద్ధమైనవి లేదా హానికరమైనవి కావచ్చు, అప్రమత్తంగా ఉండాలన్నారు. అక్రమంగా స్వేదనం చేయబడిన మద్యం, నకిలీ మద్యం లేదా ఇతర ఎక్సైజ్ సంబంధిత ఉల్లంఘనలకు సంబంధించిన ఏవైనా సంఘటనలను టోల్-ఫ్రీ ఎక్సైజ్ హెల్ప్లైన్ 14405 కు డయల్ సమాచారం ఇవ్వాలన్నారు. సమీక్ష సమావేశంలోడిప్యూటీ కమిషనర్, కాకినాడ వై. చైతన్య మురళి, సహాయ కమిషనర్ ఎమ్. శివ ప్రసాద్, జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఆఫీసర్ సిహెచ్. లావణ్య, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ 50% ఇవ్వాలి

## – జిల్లా రెవిన్యూ అధికారి టి సీతారామమూర్తికి జెడి ఆర్ఎఫ్ యూనియన్ వినతి పత్రం అందజేత



**రాజమహేంద్రవరం, మనం న్యూస్, జూన్ 29 :** జర్నలిస్ట్ ల పిల్లలకు ప్రైవేట్ విద్యా సంస్థల్లో 50 % ఫీజు రాయితీ కల్పించాలని జిల్లా రెవిన్యూ అధికారి కు వినతిపత్రం ఇచ్చినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్ట్ ల పిల్లలకు ప్రైవేట్ విద్యా సంస్థల్లో 50 % ఫీజు రాయితీ కల్పిస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జారి చేసిన ప్రభుత్వ జిఓ ను అమలు చేయటంలో ప్రైవేటు విద్యాసంస్థలు జర్నలిస్ట్ లను తీవ్రంగా వేదిస్తున్నారని జెడిఆర్ఎఫ్ అధ్యక్షులు పి. కృష్ణ , ప్రధాన కార్యదర్శి మేడా శ్రీనివాస్ సూచనల మేరకు రీజనల్ సెక్రటరి గుత్తుల మురళి , తూర్పుగోదావరి జిల్లా జెడిఆర్ఎఫ్ అధ్యక్షులు పెంకే శ్రీనివాస్ సంయుక్త ఆధ్వర్యంలో తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ వారి కార్యాలయంలో జిల్లా రెవెన్యూ అధికారికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జె డి ఆర్ ఎఫ్ రీజనల్ సెక్రటరీ గుత్తుల మురళీకృష్ణ, జిల్లా అధ్యక్షులు పెంకే శ్రీనివాస్ మాట్లాడుతూ జర్నలిస్టు పిల్లలకు 50% ఫీజు రాయితీ పై బాగా స్పందించారని, జర్నలిస్టుల న్యాయమైన సమస్యలకు అండగా నిలుస్తామని తగు హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. జెడిఆర్ఎఫ్ సభ్యులు అందరూ విద్యాసంస్థల యాజమాన్యంతో చర్చలు జరపాలని, అలాగే జర్నలిస్ట్ లతోను , యాజమాన్యం తోను తమ సమక్షంలో ప్రభుత్వం జి ఓ ను ఖచ్చితంగా అమలు అయ్యేటట్లుగా చేయాలని, జర్నలిస్ట్ ల కుటుంబాలకు అండగా నిలవాలని, పిల్లల భవిష్యత్ కు తోడ్పాటు నివ్వాలని కోరారు. జిల్లా కలెక్టర్ వారు అందుబాటులో లేని కారణంగా జిల్లా రెవిన్యూ అధికారి మరియు జిల్లా అదనపు మేజిస్ట్రేట్ తామర్ల సీతారామమూర్తికి జర్నలిస్ట్ ల సమస్యలకు న్యాయం చేయవలసినదిగాను , 50% ఫీజు రాయితీ అమలు జరిగే విధంగా చర్యలు చేపట్టమని, అందుకోసం విద్యా సంస్థల యాజమాన్యంతో జర్నలిస్టులకు కలెక్టర్ వారి ఆధ్వర్యంలో ఒక సంయుక్త సమావేశం నిర్వహించ వలసినదిగా కోరియున్నాము . మా జెడిఆర్ఎఫ్ విజ్ఞాపన మేరకు స్పందించిన జిల్లా రెవిన్యూ అధికారి వారు 50 % ఫీజు రాయితీ అమలు చేయని విద్యా సంస్థలను మా దృష్టికి తీసుకువస్తే తప్పనిసరిగా జర్నలిస్టులకు న్యాయం జరిగే విధంగా తగు స్పష్టమైన ఆదేశాలను జారీ చేస్తాం అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జె డి ఆర్ ఎఫ్ నాయకులు డి వి వి ఎస్ ఎన్ మూర్తి , పిచ్చుక మహేష్ , సునీత గౌడ్, అక్కా బత్తుల మహేష్ , రాఘవ , నల్లజర్ల శ్రీనివాసరావు, కోడి తాతారావు , యాకుబ్, నరేష్ కుమార్ , నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# పితృవియోగంతో బాధపడుతున్న టీడీపీ నాయకున్ని పరామర్శించిన ఎస్సీ నాయకులు



**ఆలమూరు, మనం న్యూస్:** ఆలమూరు మండల బడుగువానిలంక గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు ముప్పిరి వెర్రియ్య తండ్రి ముప్పిరి రాముడు ఇటీవల మరణించడంతో విషయం తెలుసుకొన్న ఎస్సీ నాయకులు అయన స్వగ్రామం బడుగువానిలంక లో కలిసి ఓదార్పు నివ్వడం జరిగింది. ఈ సందర్భంగా ముప్పిరి రాముడుకి ఘన నివాళులు అర్పించారు. ఇదే సందర్భంలో కొద్దిరోజుల క్రితం కిడ్నీ కి సంబందించిన సమస్యతో బాధపడుతున్న వెర్రియ్యకు ధైర్యాన్ని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆత్రేయపురం మండల ఎస్సీసెల్ అధ్యక్షులు పాలింగి రవిచంద్ర, రావులపాలెం ఎస్సీ నాయకుడు కొనాల అంబేద్కర్, ప్రముఖ అడ్వకెట్ కాకర రాజారావు, సత్యాల వీరాస్వామి, పొనుగుపాటి విద్యాసాగర్, వరసాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

# నూతన కార్యవర్గం ఎన్నిక



**అమలాపురం జూన్ 29 మనం న్యూస్ :** వివేకానంద నగర్ కాలనీ శ్రీ మైసమ్మ తల్లి ఆలయం నూతన కమిటీ ఎన్నిక ఆదివారం జరిగింది, ఆలయం ఫౌండర్ పంగా శ్రీహరి, మాజీ కౌన్సిలర్ కే అనంత రెడ్డి లు ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిలు గా హాజరయ్యారు. అధ్యక్షులు గా సి హెచ్ గణేష్, ఉపాధ్యక్షులు గా ఉచ్చిల రవి కుమార్, జనరల్ సెక్రటరీ కొండపాక కృష్ణ, నాగయ్య, కుమార్, కలిపాక కృష్ణ, యాకోబు, శ్యాం,సతీష్ గౌడ్, రవి, మల్లికార్జున, రాజు, కాలనీ వాసులు పాల్గొన్నారు నూతన కమిటీ ని మాజీ కౌన్సిలర్ కే అనంత రెడ్డి శాలువా లతో ఘనంగా సన్మానించారు

# సామూహిక కుంకుమ పూజలు



**కాట్రేనికోన జూన్ 29 మనం న్యూస్ :** వారాహి నవరాత్రుల సందర్భంగా చింతలమెరకలోని శ్రీ విజయలక్ష్మి దుర్గాదేవికి ఆదివారం మహిళలచే సాముహిక కుంకుమ పూజలు జరిపించారు. ఆలయ అర్చకులు ఆకొండి శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఉదయం గణపతి పూజ, పంచామృత అభిషేకం, కుంకుమ పూజ ఎంతో భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. కుంకుమ పూజలో అధిక సంఖ్యలో భక్తులు మహిళలు పాల్గొన్ని అమ్మవారికి పూజలు చేసారు. అనంతరం ప్రసాద వితరణ చేశారు.

# చేపల వేటకు వెళ్ళి మత్స్యకారుడు మృతి

**కాట్రేనికోన జూన్ 29 మనం న్యూస్ :** కాట్రేనికోన మండలం గచ్చ కాయల పోర గ్రామానికి చెందిన ముదే సుబ్బారావు శనివారం రాత్రి 1గంటకు చేపల వేట కు అల్లి పర్ర కు వెళ్ళాడు.. ఉదయం రాక పోవడం తో పర్ర భూమి లో కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలు గలింపు చర్యలు చేపట్టారు.. పర్ర భూమి లో చేపల కోసం వల వేసి... చేతిలో వల తాడు తో పాటు, చేప సంచి తో శవమై కనిపించడం తో కుటుంబ సభ్యులు బోరు న విల పిస్తున్నారు. ఈ యన కు భార్య లక్ష్మి తో పాటు ముగ్గురు అమ్మాయి లు, ఇద్దరు అబ్బాయి లు ఉన్నారు. సుబ్బారావు చేప ల వేటకు వెళ్ళి ప్రమాదవ శాత్తు మృతి చెందడం పై పోలీసులకు, రెవిన్యూ అధికారులు, మత్స్య శాఖ అధికారులకు కుటుంబ సభ్యులు పిర్యాదు చేసారు..

# అంబేడ్కర్ సామాజిక భవనం పరిరక్షణ అభివృద్ధి కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

**అమలాపురం, జూన్ 29 : మనం ప్రతినిధి :** డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సామాజిక భవనం పరిరక్షణ అభివృద్ధి కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక కాబడింది. ఈ మేరకు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమజిల్లా రాజోలు అంబేద్కర్ సామాజిక భవనంలో పరిరక్షణ అభివృద్ధి కమిటీ సమావేశం ప్రముఖ న్యాయవాది జాలెం భాస్కరరావు అధ్యక్షతన ఆదివారం కమిటీ సభ్యులు నిర్వహించారు. ఈ సమావేశంలో రాజోలు అంబేద్కర్ సామాజిక భవన పరిరక్షణ అభివృద్ధి కమిటీ చైర్మన్ గా డాక్టర్ గేదెల వరలక్ష్మిని, ప్రధాన కార్యదర్శిగా మట్టా సురేష్ కుమార్ ను, కోశాధికారులుగా చింతా శ్రీనివాస్, చింతా సత్య వరప్రసాద్ లను, నిర్వాహక కమిటీ సభ్యులుగా విప్పర్తి సాయిబాబు, మట్టా ఏడుకొండలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతన కమిటీ సభ్యులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలేసి ఘనంగా నివాళులర్పించారు. నూతన కార్యనిర్వాహక సభ్యులను కమిటీ సభ్యులైన గెడ్డం పేర్రాజు, వైస్ ఎంపీపీ పొలుమూరి శ్యాంబాబు, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా గౌరవాధ్యక్షులు దేవ రాజేంద్రప్రసాద్, పీడియం రాష్ట్ర నాయకులు దీపాటి శివప్రసాద్, దళిత చైతన్య వేదిక వ్యవస్థాపకులు బత్తుల మురళీకృష్ణ, చిలకపాటి శ్రీధర్ ఎస్సీ సంక్షేమ సంఘ నాయకులు తోటే ప్రతాప్, కొల్లాబత్తుల సతీష్, మెడబల రాజు కుమార్, జిల్లెళ్ళ వినోద్, బొడ్డపల్లి ప్రసాద్, బుంగ శ్రీను, పుల్లెళ్ళ ఆనంద్, ఎలుమర్తి వెంకట్ తదితరులు అభినందించారు.

# పశ్చిమ ప్రజా కాపునాడు ఇంచార్జి గా బత్తుల దుర్గారావు


## ప్రజాకాపునాడు రాష్ట్ర అధ్యక్షుడు యర్రంశెట్టి అంజిబాబు





**విజయవాడ సెంట్రల్ 29 ( మనం న్యూస్ ) :** ప్రజా కాపునాడు సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు యర్రంశెట్టి అంజిబాబు ఆధ్వర్యంలో విజయవాడ నగరంలో మూడు నియోజకవర్గాల భాగంగా. పశ్చిమ నియోజకవర్గ ప్రజా కాపునాడు ఇన్చార్జిగా బత్తుల దుర్గారావు ను నియమించడం జరిగింది అదేవిధంగా ఉపాధ్యక్షులు పైడి వెంకటేశ్వరరావు ఉపాధ్యక్షులు గుండు మహేష్ కార్యదర్శి కర్రీ గౌరీ కార్యదర్శి రామిశెట్టి గోపి నియమించడం జరిగిందని ప్రజాకాపునాడు రాష్ట్ర అధ్యక్షుడు యర్రంశెట్టి అంజిబాబు తన కార్యాలయంలో తెలిపారు ఈ సందర్భంగా అంజి బాబు మాట్లాడుతూ కాపులంతా ఐక్యంగా ఉండాలి కాపుల సంక్షేమానికి అభివృద్ధికి కృషి చేయాలి పశ్చిమ నియోజకవర్గంలో కాపు కళ్యాణ మండపం నిర్మాణం చేయాలి పేద కాపు మహిళకు పెళ్ళికానుక పథకాన్ని ప్రభుత్వం వారు ప్రవేశపెట్టాలి.అని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో వెన్నో రత్నారావు బొమ్మ మధు దొడ్ల రాజా బత్తిన నాగపావని కూరకుల నాగ తదితరులు పాల్గొన్నారు.

# తాళ్లపూడిలో ఉచిత వైద్య శిబిరం




**తాళ్లపూడి, 29 జూన్ (మనం న్యూస్ ):** రాజమహేంద్రవరం వేద హాస్పిటల్స్ ప్రముఖ వెన్నుముక నిపుణులు డా. పి. తేజో ఫణీంద్ర అద్వర్యం లో ఆదివారం తాళ్లపూడి గ్రామ పంచాయతీ కార్యాలయం లో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరం లో పేషెంట్ లను ఉద్దేశించి డా. తేజో ఫణీంద్ర మాట్లాడుతూ ఎముకలు గట్టి పడడానికి పౌష్టికాహారంతో కూడిన ఆహారం కాల్షియం ఆహారం తీసుకోవాలని సూచించారు. ప్రతి రోజు తగిన వ్యాయామం అవసరం అన్నారు. స్త్రీల వైద్య నిపుణులు డా . పి. లక్ష్మీ మృదుల మాట్లాడుతూ .రక్తహీనత లేకుండా గర్భిణీ స్త్రీలు చూసుకోవాలని సూచించారు. గర్భం దాల్చి నప్పటినుండి గైనకాలజిస్ట్ ని సంప్రదించాలని చూచించారు .వేద హాస్పిటల్స్ వారు నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్నీ టీడీపీ మండల టీడీపీ అధ్యక్షులు నామాన పరమేశ్వర రావు ప్రారంభించారు. మహిళా విభాగాన్ని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సింహాద్రి జనార్దన్ ప్రారంభించారు. ఉచిత మందుల విభాగాని గైనకాలజిస్ట్ డా. లక్ష్మీ మృదుల గారు ప్రారంభించారు.ఈ శిబిరం లో డా. తేజో ఫణీంద్ర , డా. లక్ష్మీ మృదుల లు వైద్య సేవలు అందించారు.

# ప్రజా సమస్యలు పరిష్కారంలో అలసత్వం వహించవద్దు

ఎమ్మెల్యే యార్లగడ్డ

**హనుమాన్ జంక్షన్ : జూన్ 29 మనం న్యూస్ :** సంవత్సరాలా తరబడి పరిష్కారానికి నోచుకోని అనేక సమస్యలు ఎమ్మెల్యే గ్రామానికి రావటంతో పరిష్కారమయ్యాయి. అంగన్వాడి స్థల వివాదానికి ఎమ్మెల్యే యార్లగడ్డ ఆదేశాల మేరకు కేవలం గంటల వ్యవదిలో నే అధికారులు పరిష్కరించారు. బాపులపాడు మండలం పెరికీడు వంతెన గ్రామానికి శనివారం సాయంత్రం ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు పర్యటించారు. కాకులపాడు ఛానల్ కు నీటిని విడుదల చేసేందుకు గ్రామంలోని చింతా సీతయ్య జూనియర్ కళాశాల మీదుగా రామాలయం మీదుగా ఏలూరు కాలవ వద్దకు వెళ్లారు. నీటి విడుదలకు ముందుగా కళాశాల పక్కనే ఉన్న అంగన్వాడి టీచర్ గొట్టాపు రజిని స్థల వివాదాన్ని యార్లగడ్డకు వివరించారు. అంగన్వాడి భవనం ప్రహరీ గోడ నిర్మాణానికి నిధులు మంజూరు అయ్యాయని స్థల వివాదం కారణంగా ప్రహరీ గోడ నిర్మాణం ఆగిపోయిందని ఎమ్మెల్యేకి




విన్నవించారు. స్పందించిన ఎమ్మెల్యే వెంకట్రావు తక్షణం సమస్యను పరిష్కరించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. సమస్యను ఇంతవరకు తన దృష్టికి ఎందుకు తీసుకోరాలేదని ప్రశ్నించారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు రంగంలోకి దిగిన రెవెన్యూ అధికారులు గంటల వ్యవదిలో భూమిని సర్వే చేసి అంగన్వాడీ స్థలానికి హద్దులు నిర్ణయించి మార్కింగ్ చేశారు. దీంతో ప్రహరీ గోడ నిర్మాణానికి మార్గం సుగుమం అయ్యింది. ఏళ్ల తరబడి పరిష్కారం కాని సమస్య కేవలం గంటల వ్యవధిలో పరిష్కారం కావడంతో అంగన్వాడీ సిబ్బంది, గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తూ యార్లగడ్డ కు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే గ్రామంలోని డ్రైనేజీ వల్ల ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు చెప్పగా వెంటనే గ్రామంలోని డ్రైనేజీలు అన్నీ శుభ్రం చేసి మురుగు నీరు సక్రమంగా పారేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పెరికీడు వంతెన రామాలయం వద్ద ఏలూరు కాలువ రేవుని పరిశుభ్రం చేసి మరమ్మత్తులు నిర్వహించాలని యార్లగడ్డ వెంకట్రావు పంచాయతీ,ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. గ్రామంలోని ప్రజల సమస్యల పరిష్కారంలో అలసత్వం వహిస్తే సహించేది లేదని గ్రామపంచాయతీ అధికారులను ఎమ్మెల్యే హెచ్చరించారు. పనిచేసే అధికారులకు మాత్రమే గన్నవరం నియోజకవర్గ%శీ% లో స్థానం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ సమన్వయకర్త చలమలశెట్టి రమేష్ బాబు, డిస్ట్రిబ్యూటరి కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి రాజేష్ , వేగిరెడ్డి పాపారావు, దయాల రాజేశ్వరరావు,కొత్తూరు ఆంజనేయులు, సింగవరపు దుర్గా ప్రసాద్ , ప్రత్తిపాటి ప్రమీలా రాణి, జాస్తి భూపతి తదితరులు పాల్గొన్నారు.

# మలకపల్లి గ్రామంలో జూలై 1న సీఎం పర్యటన

పెన్షన్ పంపిణీ, మార్గదర్శుల లబ్ధిదార కుటుంబాలతో ముఖాముఖి

కలెక్టర్ పి ప్రశాంతి





**తాళ్లపూడి, 29 జూన్ (మనం న్యూస్ )** తూర్పు గోదావరి జిల్లా పర్యటన లో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తాళ్లపూడి మండలం మలకపల్లి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీ కార్యక్రమం లో , అనంతరం పి.4 గ్రామ సభలో పాల్గొనడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి తెలియ చేశారు. ఆదివారం స్థానిక ఆర్డీవో కార్యాలయంలో సమన్వయ శాఖల అధికారులతో జూలై ఒకటి మంగళవారం సీఎం పర్యటన నేపథ్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తూర్పు గోదావరి జిల్లా కొవ్వూరు నియోజక వర్గంలో మలకపల్లి గ్రామంలో పర్యటన నేపథ్యంలో ముందస్తు ఏర్పాట్ల విషయంలో జిల్లా అధికారులు పూర్తి స్థాయిలో సన్నద్ధంగా ఉండాలని ఆదేశించారు. వాతావరణ పరిస్థితుల ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని తెలిపారు.

ముఖ్యమంత్రి కార్యక్రమాల సమన్వయకర్త పెందుర్తి వెంకటేష్, జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు, డి ఆర్వో టి సీతారామ మూర్తి, ఆర్డీవో రాణి సుస్మిత, సిపివో ఎల్ అప్పల కొండ, డిఆర్ డి ఏ పిడి ఎన్విఎస్ మూర్తి, డీఐపిఆర్వో కె. లక్ష్మీ నారాయణ, హౌసింగ్ పిడి ఎస్ భాస్కర్ రెడ్డి , డిటిసి ఆర్ సురేష్, డీఎం హెచ్ వో కే వెంకటేశ్వరరావు, ఆర్ అండ్ బి ఎస్ ఈ ఎస్బివి రెడ్డి , ఇతర జిల్లా అధికారులు, తహసిల్దార్ ఎంపిడివో లు, తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కార్యాలయ ఉన్నతాధికారులు రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనలో భాగంగా లబ్ధిదారుల ఇంటి వద్దనే ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొనడం జరుగుతుందని తెలియ చేశారు. అనంతరం గ్రామ సభలో మార్గదర్శులుతో లబ్దిదార కుటుంబాలతో ముఖాముఖి కార్యక్రమం లో పాల్గొనడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి పర్యటనను పురస్కరించుకుని , భద్రతా పరమైన ఏర్పాట్లు, గ్రామసభ తదితర అంశాలపై హెలిప్యాడ్ , రూట్ మ్యాప్ పై , మెడికల్ క్యాంపు, అగ్ని మాపక వ్యవస్థ , కలెక్టర్ సూచనలు చెయ్యడం జరిగింది. అనంతరం క్షేత్ర స్థాయిలో పరిశీలన కోసం చేసుకోవాలలని పేర్కొన్నారు. జూలై ఒకటోవ తేదీన కొవ్వూరు నియోజక వర్గంలో కార్యక్రమం చేపట్టడం జరుగుతోందన్నారు. ఈ పర్యటన పూర్తి స్థాయిలో విజయవంతం చేయడంలో, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. రానున్న 24 గంటల సమయాన్ని వృధాపోకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇప్పటికే పెన్షన్ పంపిణీ కోసం లబ్ధిదారులు గుర్తింపు, మార్గదర్శులతో, లబ్ధిదార కుటుంబాల తో ముఖ్యమంత్రి ముఖాముఖి సంబంధించి చర్యలు తీసుకోవాలని, ఈ ప్రక్రియను జాయింట్ కలెక్టర్, ఆర్డీవో, డిఆర్డిఏ పిడి లు వ్యక్తిగతంగా పర్యవేక్షణ చేయాలని తెలిపారు. గ్రామ సభ వేదిక ద్వారా ప్రజలను, గ్రామస్తులను ఉద్దేశించి రాష్ట్ర ముఖ్యమంత్రి సందేశం ఇవ్వడం జరుగుతుందని, అందు కోసం ఆర్ అండ్ బి అధికారులు సభా వేదిక, హెలిప్యాడ్ ఏర్పాట్లను పూర్తి చేసి, భద్రత సిబ్బంది కి వివరాలు వెల్లడించాలన్నారు. సౌండ్ సిస్టమ్, డిజిటల్ స్క్రీన్, ప్రత్యక్ష ప్రసారం, మీడియా సమన్వయం తదితర అంశాలను సమాచార శాఖ అధికారులు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయం ఆదేశాల మేరకు అన్ని విధాలుగా పకడ్బంది ఏర్పాట్లు చెయ్యాల్సి ఉంటుందన్నారు. ప్రోటోకాల్ అనుసరించి ఏర్పాట్లను పర్యవేక్షణ చేయాల్సి ఉందన్నారు.

అనంతరం ముఖ్యమంత్రి కార్యక్రమాలకు సంబంధించిన పెందుర్తి వెంకటేష్, కొవ్వూరు శాసన సభ్యులు ముప్పిడి వెంకటేశ్వర రావు, ఎస్పీ డి నరసింహా కిషోర్, కొవ్వూరు డీఎస్పీ , కొవ్వూరు నియోజక వర్గం బీజేపీ పార్టీ ఇంచార్జీ, ఇతర ప్రజా ప్రతినిధులు, మలకపల్లి గ్రామంలో కలెక్టర్, ఇతర అధికారులు పర్యటించడం జరిగింది.

# రోటరీ క్లబ్ సేవా కార్యక్రమాలు అభినందనీయం

సేవా కార్యక్రమాలు మరింత విస్తృతం చేయాలి

ప్రతి ఒక్కరూ సామాజిక సేవ దృక్పథాన్ని అలవరుచుకోవాలి

రాజమహేంద్రంలో నిర్వహించిన రోటరీ క్లబ్ విజయం డిస్ట్రిక్ట్ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో మంత్రి కందుల దుర్గేష్ వెల్లడి

ఏడాది కాలంగా సేవా రంగంలో కృషి చేసి అవార్డులు పొందిన పలువురికి అవార్డుల ప్రదానం, అభినందనలు

ప్రభుత్వం చేస్తున్న కృషికి స్వచ్ఛంధ సంస్థలు చేదోడు వాదోడుగా అండగా నిలుస్తుండటం శుభ పరిణామం

అతిమంగా ప్రభుత్వం, స్వచ్ఛంధ సంస్థల లక్ష్యం ప్రజాశ్రేయస్సు, రాష్ట్రాభివృద్ధి అని స్పష్టం చేసిన మంత్రి కందుల దుర్గేష్






**రాజమహేంద్రవరం జూన్ 29 మనం బ్యూరో :** ప్రజాశ్రేయస్సు, రాష్ట్ర అభివృద్ధి అంతిమ లక్ష్యంగా ప్రభుత్వం, స్వచ్ఛంధ సంస్థలు, పౌర సమాజం పనిచేయాలని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. ఆదివారం రాజమహేంద్రవరం జెఎన్ రోడ్డులోని చెరుకూరి వీర్రాజు సుబ్బలక్ష్మీ కన్వెన్షన్ సెంటర్ లో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన విజయం డిస్ట్రిక్ అవార్డ్స్ నైట్ కార్యక్రమంలో మంత్రి కందుల దుర్గేష్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. గడిచిన ఏడాది కాలంగా సేవాభావాన్ని చాటుతూ అవార్డులు పొందిన పలువురికి పురస్కారాలు ప్రదానం చేసి పేరుపేరున మంత్రి దుర్గేష్ అభినందించారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ సామాజిక సేవ దృక్పథాన్ని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం చేస్తున్న కృషికి స్వచ్ఛంధ సంస్థలు చేదోడు వాదోడుగా అండగా నిలుస్తుండటం శుభ పరిణామమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ సమాజానికి రోటరీ క్లబ్ అందిస్తున్న సేవలు అభినందనీయమని కొనియాడారు. ఇదే స్ఫూర్తితో మరింత విస్తృతంగా సేవా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.



సమాజం నుండి తీసుకోవడమే కాదు సమాజానికి ఎంతో కొంత తిరిగి ఇవ్వాలన్న స్ఫూర్తి ప్రశంసించదగి నదన్నారు. రోటరీ క్లబ్ సభ్యులు తాము నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించడం అభినంద నీయమన్నారు. ఈ క్రమంలో అత్యుత్తమ సేవలు ప్రదర్శించిన వారికి పురస్కారాలు ప్రదానం చేయడం మరింత ప్రోత్సాహకరంగా ఉంటుందన్నారు. ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాల్లో భారతదేశం ఒక్కటే పోలియో రహిత దేశంగా మారిందన్నారు. ఈ అంశంలో రోటరీ క్లబ్ సేవలు అభినందనీయమన్నారు. కూటమి ప్రభుత్వం ఆరోగ్యాంధ్రప్రదేశ్ లక్ష్యంగా పని చేస్తోందన్నారు. పోలియో ఫ్రీ ప్రపంచంగా మార్చేందుకు రోటరీ క్లబ్ చేస్తున్న కృషి కొనియాడదగినదన్నారు. ప్రజారోగ్యమే లక్ష్యంగా తమ దగ్గరున్న వ్యాక్సిన్ ను ప్రజానీకానికి అందించేందుకు అనుమతి కావాలని క్లబ్ నిర్వాహకులు కోరారని, తదుపరి కేబినెట్ లో ఈ అంశంపై మాననవనరుల మంత్రి నారా లోకేష్, వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ తో చర్చిస్తానని హామీ ఇచ్చారు. ప్రత్యక్ష రాజకీయాల్లో విద్యార్థి దశ నుండి ఉన్నానని తన ప్రస్థానాన్ని మంత్రి దుర్గేష్ తెలిపారు. అప్పట్లో మారేడుమిల్లిలో రోటరీ క్లబ్ సేవలు అందించే కార్యక్రమంలో తాను ఒక సభ్యుడిగా పాల్గొన్న విషయాన్ని గుర్తుచేశారు. తాను ఇంటర్మీడియట్ చదివే రోజుల్లో ఇలాంటి ప్రఖ్యాత క్లబ్ లలో సభ్యుడిగా సేవా భావాన్ని అలవరుచుకొన్నానని ఈ క్రమంలోనే తాను రాజకీయాల్లో ప్రజలకు సేవ చేసే అవకాశాన్ని పొందానని తెలిపారు. ప్రజాసమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ప్రత్యేకించి విద్య, వైద్యంలో విప్లవాత్మక మార్పులతో ముందుకువెళ్తుందన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి ఆంధ్రప్రదేశ్ గా మార్చేందుకు కూటమి ప్రభుత్వం పనిచేస్తోంద న్నారు. పౌర సమాజం,స్వచ్ఛంధ సంస్థలు ప్రజలను చైతన్యవంతం చేసి, ప్రజా సేవలో భాగమై ప్రభుత్వానికి తోడుగా నిలవాలన్నారు. అప్పుడే ప్రభుత్వ లక్ష్యాలు నెరవేరుతాయని తెలిపారు.





ప్రపంచవ్యాప్తంగా ఈ తరహా సేవా కార్యక్రమాలు అందిస్తున్న సంస్థగా రోటరీ ఇంటర్నేషన్ క్లబ్ నిలుస్తుందన్నారు. చేయి చేయి కలిపి ముందుకు వెళ్దామని, ప్రభుత్వ కార్యక్రమాల్లో చేదోడు వాదోడుగా ఉండాలని సూచించారు. తద్వారా క్లబ్ కు కావాల్సిన అనుమతులు అందించేందుకు దోహదపడతామన్నారు. ఈ సందర్భంగా కళలకు కాణాచి అయిన రాజమహేంద్రవరం గురించి,తమ రచనలు, విధానాల ద్వారా ప్రజల్లో చైతన్యం రగిలించిన ఆదికవి నన్నయ్య, ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు,ప్రముఖ సంఘ సంస్కర్త కందుకూరి వీరేశలింగం తదితర ఎందరో నడయాడిన నేలపై ఈ తరహా కార్యక్రమాలు నిర్వహించుకోవడం ఆనందంగా ఉందన్నారు.

# మధుమేహ నియంత్రణలో నేరేడు గింజల పొడి కీలక పాత్ర..

నేరేడు పండ్లు కేవలం రుచికరంగా ఉండటమే కాదు, మధుమేహ నియంత్రణలోనూ కీలక పాత్ర పోషిస్తుంది. జీర్ణక్రియను మెరుగుపరచడంతో పాటు రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచడంలో నేరేడు గింజల పొడి ఒక అద్భుత ఔషధంలా పనిచేస్తుందని వైద్యనిపుణులు చెబుతున్నారు. ఇది ఒక అండర్‌రేటెడ్ సూపర్ ఫుడ్ అని పేర్కొంటున్నారు.



**నేరేడు పండులో ఉండే పోషకాలు..**

కేలరీలు తక్కువ : ఒక కప్పు నేరేడు పండులో సుమారు 60 కేలరీలు మాత్రమే ఉంటాయి. ఇది బరువు నియంత్రణకు అద్భుతమైన ఎంపిక.పుష్కలంగా యాంటీఆక్సిడెంట్లు : నేరేడు పండ్లలో యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి శరీరానికి హాని కలిగించే ఫ్రీ రాడికల్స్ నుంచి రక్షిస్తాయి. ఇది క్యాన్సర్, గుండె జబ్బులు, మధుమేహం వంటి దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. మధుమేహ నియంత్రణ: నేరేడు పండ్లలో ఇన్సులిన్ స్రావాన్ని పెంచే, ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగుపరిచే సమ్మేళనాలు ఉన్నాయి. ఇవి రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడతాయి. జీర్ణక్రియ మెరుగు: నేరేడు పండ్లలోని ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది, మలబద్ధకాన్ని నివారిస్తుంది. రోగనిరోధక శక్తి పెంపు: విటమిన్ సి పుష్కలంగా ఉండటం వల్ల నేరేడు పండ్లు రోగనిరోధక శక్తిని పెంచి, అంటువ్యాధుల నుంచి రక్షిస్తాయి. గుండె ఆరోగ్యానికి: నేరేడు పండ్లలోని యాంటీఆక్సిడెంట్లు ఇన్ఫ్లమేషన్ ను తగ్గించి, గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించడం ద్వారా గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి.

# ఘనంగా గాయత్రి అమ్మవారి సారె కార్యక్రమం





**వీరులపాడు మండలం: 29 జూన్ మనం న్యూస్** నరసింహారావుపాలెం లో అగస్త్య పీఠంలో వేంచేసి ఉన్న శ్రీ శ్రీ శ్రీ గాయత్రి అమ్మ వారికి ఆదివారం ఉదయం 9 గంటలకు ఆషాడ మాస సారె కార్య క్రమం అత్యంత వైభవంగా మేళ తాళాలు తో వేలాది మంది మహిళలు తో ఊరేగింపుగా సమర్పించడం జరిగినది. అనంతరం వారాహి అమ్మవారికి సామూహిక కుంకుమార్చనలు జరిగాయి ఈ కార్యక్రమంలో షుమారు 1500 మంది మహిళలు కుంకుమార్చన కార్యక్రమం లో పాల్గొన్నారు. అనంతరం అన్నప్రసాద కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉప ముఖ్యమంత్రి సతీమణి బట్టి నందిని విక్రమార్క, మరియు కృష్ణా జిల్లా జనసేన అధ్యక్షులు సామినేని ఉదయభాను, మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు జరగటం ఎంతో ఆనందంగా ఉందని ఈ పీఠం చుట్టుపక్కల గ్రామాలను మరియు రెండు తెలుగు రాష్ట్రాలు సుభిక్షంగా ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మొండి తోక జగన్ మోహన్ రావు, తెలంగాణ కాపు అధ్యక్షులు కొండ దేవయ్య వీరులపాడు ఎంపీపీ కోటేరు శ్రీలక్ష్మి,గ్రామ సర్పంచి బొమ్మిశెట్టి దుర్గాదేవి, మాజి కాపు కార్పొరేషన్ డైరెక్టర్ బొమ్మిశెట్టి భాస్కరరావు, శీలం వెంకటరమణారెడ్డి,మరియు వేలాదిమందిగా మహిళలు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారుని అగస్త్య పీఠం పీఠాధిపతి శ్రీ సుగుణానంద గాయత్రి స్వామి తెలియజేశారు.

# కాపుల న్యాయమైన డిమాండ్‌ను పరిష్కరించాలి





**గాంధీనగర్ జూన్ 29 మనం న్యూస్:** కాపులు యొక్క న్యాయమైన డిమాండ్‌ను పరిష్కరించే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేయాలని కాపు రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర కన్వీనర్స్ రావి శ్రీనివాస్, చనమల్ల ప్రసాద్ రావు తెలిపారు. ఈ మేరకు ఆదివారం గాంధీనగర్ ప్రెస్ క్లబ్ నందు వారు విలేకరుల సమావేశం జరిపారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ బీసీలకు గానీ, ఇటు ఈడబుల్యుఎస్ లోని ఇతర ఓసీలకు గానీ ఏ విధమైన నష్టం లేకుండా కాపు తెలగ బలిజ ఒంటరి కులాల వారికి జనాభా ప్రాతిపాధికగా మహారాష్ట్రలోని మరాఠాలకు ప్రత్యేక రిజర్వేషన్ అమలు చేస్తున్న మాదిరిగా ఏపీలో కూడా 12% ప్రత్యేక రిజర్వేషన్ లు కల్పించాలన్నారు. ఈ ఏకైక డిమాండ్ సాధనే లక్ష్యంగా కాపు రిజర్వేషన్ పోరాట సమితి తీర్మాణాలనీ, కాపు,తెలగ, బలిజ, ఒంటరి కులాల వారికి జనాభా ప్రాతిపాధికగా 12% ప్రత్యేక రిజర్వేషన్ సత్వరమే కల్పించాలన్నారు.బీసీ లకు స్థానిక సంస్థలు నామినేటెడ్ పోస్టు తో పాటు విద్యా ఉద్యోగాల్లో కూడా 34% రిజర్వేషన్ కల్పించాలన్నారు. ఈడబ్ల్యూఎస్ లోని ఇతర ఓసీలకు అనగా బ్రాహ్మణ, క్షత్రియ, వెలమ, ఆర్య, వైశ్య, రెడ్డి, కమ్మ తదితరులలోని పేదలకు ఈ డబ్ల్యూఎస్ 10% రిజర్వేషన్ కొనసాగించాలన్నారు. జూలై 4 వ తేదిన అమరజీవి వంగవీటి మోహనరంగా జయంతి సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగాగల రంగా విగ్రహాలు వద్ద వారికి ఘనమైన నివాళి అర్పించి కాపు రిజర్వేషన్ల వినతి పత్రాన్ని రంగా విగ్రహాలకు సమర్పించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాపు జే ఏ సి చైర్మన్ అమ్మా శ్రీనివాస్ నాయుడు, కాపునాడు జాతీయ అధ్యక్షులు గాళ్ళ సుబ్రహ్మణ్యం, కాపునాడు రాష్ట్ర అధ్యక్షులు అర్జా రామకృష్ణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల తిరుమల రావు, రాయల సేన అధ్యక్షులు కోరుమావిల్ల ఈశ్వర్,మెర్ల నాగ సత్యనారాయణ, కాకిలేటి హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

# వూటుకూరి ఆధ్వర్యంలో దేవాంగ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశం






**అమలాపురం జూన్ 29 మనం ప్రతినిధి :** శ్రీభాల త్రిపురసుందరి సోమలింగేశ్వర కల్యాణ మండపం ఏలూరు పట్టణం నందు రాష్ట్ర కార్యవర్గ సమావేశం వూటుకూరి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి అధ్యక్షతన ఆదివారం జరిగినది. ప్రతేక అతిథులుగా యర్ర వీర్రాజు హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన అమ్మవారు పూజ కార్యక్రమం తో సభ ప్రారంభ మైనది. అధ్యక్షుల వారి అదేశం మేరకు ప్రధానకార్యదర్శి అజెండా లోని విషయాలను సభలో ప్రవేశ పెట్టగా రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘం నాయకులు గౌరవాధ్యక్షులు, గౌరవసలహాదారులు వర్కింగ్ ప్రెసిడెంట్స్ కార్యదర్శులు, ఉపాకోశాది కారులు కార్యవర్గ సభ్యులు, అనుబంధం విభాగాల అధ్యక్ష కార్యదర్శులు దేవాంగ పెద్దలు విపులంగా చర్చించి దిశ నిర్దేశం చేశారు.సభికులు ఇచ్చిన సూచనలు సలహాలతో అజెండా లోని విషయాలను అమోదించడం జరిగినది. సభను ఉద్దేశించి యర్ర వీర్రాజు , బండారు ఆనంద్ ప్రసాద్ , వట్టం గణేష్, ముప్పన వీర్రాజు , యర్ర సోమలింగేశ్వర రావు , దొంతంశెట్టి నరసింహారావు , చంగల మహేష్ , పులి రామచంద్ర బండ్ల బాబు , పిచ్చుక శ్యామ్ , బల్ల వెంకటేశ్వర రావు కర్ణ చంద్రశేఖర్ , పశుపతి ప్రభాకర్ , చింత వీర భద్రరావు , అల్లంకి నాగేశ్వరావు, జానా శంకర రావు నక్కిన చిన వెంకట రాయుడు నక్కిన విజయలక్ష్మి వేదికపై నుండి ప్రశంగించారు.సభ్యత్వ నమోదు కార్యక్రమం వేగవంతం చెయ్యాలని, నామినేటెడ్ పదవులు పొందిన మన వారికీ పార్టీలకతీతంగా సన్మానం చెయ్యాలని ఆ రోజు మహోత్సవాన్ని మంగళగిరి లో ఘనంగా నిర్వహించాలని సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించాలని తీర్మానం చేశారు.

# లయన్స్ క్లబ్ అధ్యక్షునిగా శ్రీరాం బదరి నారాయణ ,కార్యదర్శిగా కాసిం సైదా

**జగ్గయ్యపేట జూన్ 29 మనం న్యూస్ :** లయన్స్ క్లబ్ ఆఫ్ జగ్గయ్యపేట అధ్యక్షునిగా లయన్ శ్రీరామ్ బదరి నారాయణ, కార్యదర్శిగా షేక్ ఖాసిం సైదా, కోశాధికారిగా బండారు రవికుమార్ లు ఎంపికయ్యారు. లైన్స్ క్లబ్ ఆఫ్ జగ్గయ్యపేట 2025-2026 లకు గాను నూతన కార్యవర్గ ఎంపిక ఎన్నికల అధికారి మరియు జోన్ చైర్మన్ లయన్ రాజా కేశవ్ ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. లైన్స్ క్లబ్ అధ్యక్షునిగా శ్రీరామ్ బదరి నారాయణ, కార్యదర్శిగా షేక్ ఖాసిం సైదా, కోశాధికారిగా బండారు రవికుమార్ , సంఘ ఉపాధ్యక్షులు1గా కరుణాకర్ , ఉపాధ్యక్షులు2 గా మహేష్, మెంబర్షిప్ చైర్మన్ గా మోహన్ బాబు, క్లబ్ కోఆర్డినేటర్ గా మేజర్ సత్యనారాయణ ,సర్వీస్ చైర్మన్గా పసుపులేటి ప్రసాద్ ,కమ్యూనికేషన్ చైర్మన్ గా నారాయణరెడ్డి ,క్లబ్ అడ్మినిస్ట్రేటర్ గా రాజా కేశవ్ ప్రసాదులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు లైన్స్ క్లబ్ కార్యదర్శి షేక్ కాసిం సైదా తెలిపారు.




# వాసవి సేవా సమితి ఆధ్వర్యంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి ఆషాడ సారే సమర్పణ

సారే సమర్పించిన వాగ్దేవి విద్యాసంస్థల అధినేత సరిత ,సురేష్ దంపతులు





**జగ్గయ్యపేట జూన్ 29 మనం న్యూస్ :** పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి ఆషాడ మాసం సందర్భంగా వాసవి సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం ఆషాడ సారే సమర్పించారు. కోదాడ రోడ్డులోని వాగ్దేవి విద్యాసంస్థల అధినేత బుస్సా సురేష్ సరిత దంపతులు నివాసం నుంచి ప్రత్యేక వాహనంపై అమ్మవారికి సమర్పించే వస్త్రాలు పసుపు కుంకుమ ఇతర వస్తువులను శోభాయాత్రగా అద్దాల బజార్ లోని అమ్మవారి దేవస్థానానికి తీసుకొని వచ్చారు. కోలాట బృందాల నృత్యాల నడుమ కోలాహలంగా శోభాయాత్ర చిరుజల్లుల కురుస్తున్నప్పటికీ ఉత్సాహంగా జరిగింది. కార్యక్రమంలో వాసవి సేవాసమితి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కాకరపర్తి సోమేశ్వరరావు, జిల్లా గౌరవాధ్యక్షు డు పేరూరు నరసింహారావు, అధ్య క్షుడు యన్నాకుల రాంబాబు, కోశా ధికారి కంభంపాటి రవి, మరియు పట్టణ వైశ్య ప్రముఖులు సంకా వెంకట్రావు, చింత శేషానందం, వాసవి సేవా సమితి పట్టణ, నియో జకవర్గ నాయకులు చౌట రమేష్, డోగుపర్తి సురేష్ తదితరులు పాల్గొన్నారు.